# దేవుడు మంచి దేవుడు



ఆశిష్ రాయిచూర్

ఉచిత పంపిణీ కోసం మాత్రమే
ఆల్ పీపుల్స్ చర్చ్ & వరల్డ్ re ట్రీచ్, బెంగళూరు, ఇండియా ముద్రించి పంపిణీ చేసింది.
మొదటి ఎడిషన్ ముద్రించబడింది: అక్టోబర్ 2005
తెలుగు అనువాదం - డిజిటల్ విడుదల అక్టోబర్ 2020

**Contact Information:**
All Peoples Church & World Outreach,
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout, 2nd Block,
Kalyan Nagar, Bangalore 560043 Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: bookrequest@apcwo.org
Website: **apcwo.org**

Unless otherwise indicated, all Scripture quotations are taken from the Holy Bible, New King James Version. Copyright © 1982 by Thomas Nelson, Inc., Used by permission. All rights reserved.

Biblical definitions, Hebrew and Greek words and their meanings are drawn from the following resources:

Thayer's Greek Definitions. Published in 1886, 1889; public domain.

Strong's Hebrew and Greek Dictionaries, Strong's Exhaustive Concordance by James Strong, S.T.D., LL.D. Published in 1890; public domain.

Vine's Complete Expository Dictionary of Old and New Testament Words, © 1984, 1996, Thomas Nelson, Inc., Nashville, TN.

ఆర్థిక భాగస్వామ్యం

మా ఈ ప్రచురణలను ఆల్ పీపుల్స్ చర్చ్ సభ్యుల, భాగస్వాముల, స్నేహితుల ఆర్థిక సహకారంతో ముద్రించి ఉచితంగా పంపిణీ చేయడం సాధ్యపడుతున్నది. ఈ ప్రచురణ ద్వారా మీరు మేలు పొందినట్లయితే ఆల్ పీపుల్స్ చర్చ్ ద్వారా ప్రచురితమౌతున్న ఈ పుస్తకాల ముద్రణ, పంపిణీ కోసం ఆర్థికంగా సహకరించి తోడ్పడవలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మీ విరాళాలు ఏ విధంగా ఇవ్వాలి అని తెలుసుకోడానికి **apcwo.org/give** వెబ్‌సైట్ చూడండి. లేక, ఈ పుస్తకం చివరిలో "ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వామ్యం" అనే పేజీ చూడండి. కృతజ్ఞతలు !

మెయిలింగ్ జాబితా

ఆల్ పీపుల్స్ చర్చ్ నుండి ఉచిత పుస్తకాలు విడుదలైనప్పుడు తెలియజేయడానికి, మీరు apcwo.org వద్ద

మా మెయిలింగ్ జాబితాకు చందా పొందవచ్చు

# దేవుడు
# మంచి దేవుడు

# విషయసూచిక


1. దేవుని గురించిన మన అవగాహన ........................................................ 1

2. దేవుని నిజమైన చిత్రంపై ముసుగు తొలగింది........................................................ 2

3. దేవుని గురించిన ప్రాముఖ్యమైన సత్యాలు........................................................ 4

4. దేవుడు మంచి దేవుడు........................................................ 6

5. అదృశ్య దేవుని నిజమైన స్వరూపం యేసు క్రీస్తు........................................................ 9

# 1. దేవుని గురించిన మన అవగాహన

ఇతరులు దేవుని గురించి ఏం చెప్పారు, మన గత అనుభవాలు, పరిశీలనలు, మనం చదివినవి, విశ్లేషణలు మొదలైన అంశాలపై దేవుని గురించిన మన అవగాహన ఆధారపడి ఉంటుంది. కాని ఇవేవీ సరైనవి కాకపోవచ్చు! ఉదాహరణకు, బీమా కంపెనీలు భూకంపాలు, తుపానులు, సుడిగాలుల వంటి ప్రకృతి వైపరీత్యాలను "దైవకార్యాలు" అని చెబుతూ, కాబట్టి వాటి విషయంలో బీమా వర్తించదని తమ నియమాల్లో పేర్కొంటారు. అలాంటి నియమాలు మనం విన్నప్పుడు, మనం దేవుని గురించి తప్పు అవగాహన పెంపొందించుకోవడం ఆరంభిస్తాం. ఎందుకంటే తుపానులు, భూకంపాలు మొదలైన ప్రకృతి వైపరీత్యాలను కలిగించేవాడు దేవుడే కదా అని ఆలోచిస్తాం.

మనం రక్షణ పొంది, చాలాకాలం క్రైస్తవులుగా జీవించిన తర్వాత కూడా, దేవుని గురించిన మన అభిప్రాయం దోషపూరితంగా, అసంపూర్ణమైనదిగా, తప్పుగా ఉండే అవకాశం ఉంది. దేవుని గురించి సరైన తలంపు మనకు ఉండకపోవచ్చు. మన గతానుభవాల మీద ఆధారపడి, దేవుడు ఎవరు, ఆయన ఏమి చేస్తాడు, ఆయన ఎలా పనిచేస్తాడు అనేవాటిని గురించి మనకున్న అనేక పక్షపాత ధోరణులు, అపార్థాలు, తప్పుడు అభిప్రాయాలను దాచుకోవడానికి చూస్తాం. కొన్నిసార్లు మనం మత సంబంధమైన ప్రదేశాలలో విన్నవి, మతగ్రంథాలలో చదివినవి కూడా దేవుని గూర్చి మనకు తప్పు సమాచారం అందించడం వలన, మనం దేవుని గురించి ఒక అసంపూర్ణమైన, తప్పు అభిప్రాయాన్ని కలిగి ఉండడానికి అవకాశం ఉంది. దేవుని గురించిన మన అభిప్రాయం సరైనదేనని మనం అనుకుంటూ ఉండవచ్చు, కాని వాస్తవంగా అది నిజం కాకపోవచ్చు.

# 2. దేవుని నిజమైన చిత్రంపై ముసుగు తొలగింది

రోమా 1:20-23

**20 ఆయన అదృశ్య లక్షణములు, అనగా ఆయన నిత్యశక్తియు దేవత్వమును, జగదుత్పత్తి మొదలుకొని సృష్టింప బడిన వస్తువులను ఆలోచించుట వలన తేటపడు చున్నది గనుక వారు నిరుత్తరులై యున్నారు.**
**21 మరియు వారు దేవుని నెరిగియు ఆయనను దేవునిగా మహిమపరచ లేదు, కృతజ్ఞతా స్తుతులు చెల్లింపను లేదు గాని తమ వాదముల యందు వ్యర్థులైరి.**
**22 వారి అవివేక హృదయము అంధకార మాయెను; తాము జ్ఞానులమని చెప్పుకొనుచు బుద్ధిహీనులైరి.**
**23 వారు అక్షయుడగు దేవుని మహిమను క్షయమగు మనుష్యుల యొక్కయు, పక్షుల యొక్కయు, చతుష్పాద జంతువుల యొక్కయు, ప్రతిమా స్వరూపముగా మార్చిరి.**

దేవుని స్వభావము ఆయన సృష్టిలో బయల్పరచబడింది. ఆయన అదృశ్యలక్షణాలు, ఆయన నిత్యశక్తి, దైవత్వము ఆయన సృష్టిద్వారా స్పష్టంగా కనిపిస్తాయి, అర్థమౌతాయి. సృష్టి తనను చేసిన వాని మహిమను గూర్చి చెబుతుంది (కీర్తన 19:1-3). బాధాకరమైన విషయం ఏమిటంటే, ప్రజలు “సృష్టికర్త”ను కాక “సృష్టి”ని ఆరాధించడం మొదలుపెట్టారు. ఆయన సృష్టిని గమనించడం ద్వారా మనం సృష్టికర్తను గూర్చి నేర్చుకోవచ్చు, గాని సృష్టినుండే దేవుణ్ణి తయారు చేసుకోకుండా జాగ్రత్త పడాలి.

2 తిమోతి 3:16-17

**దైవావేశము వలన కలిగిన ప్రతి లేఖనము ఉపదేశించుటకును, ఖండించుటకును, తప్పు దిద్దుటకును, నీతియందు శిక్ష చేయుటకును ప్రయోజనకరమై యున్నది.**

సృష్టి మాత్రమే కాకుండా, దేవుని అసలైన రూపాన్ని మనకు విశదపరచడానికి దేవుని వాక్యం ఉంది. ఎందుకంటే బైబిల్ దేవుడు రాసినదే. ప్రతి లేఖనము మనకు దైవావేశము వలన వచ్చింది. లేఖనమంతా దేవుని ఊపిరి నుండి, దైవ ప్రేరణవల్ల వచ్చిందని మనకు తెలుసు. లేఖనాలు రాసిన వారిపై దేవుని హస్తం ఉంది, కాబట్టి తాను ఎవరో, తన గుణలక్షణాలు, స్వభావాలు ఏమిటో తెలియ జేసే దేవుని స్వయం ప్రత్యక్షతే బైబిల్.
దేవుని స్వభావాలను, ఆయన గుణలక్షణాలను అనేకం మనం బైబిల్లో చదువుతాం:

- దేవుడు స్వయంభవుడు—తన ఉనికి కోసం ఆయన ఎవరిపైనా, దేనిపైనా ఆధారపడడు.
- దేవుడు నిత్యుడు—కాలానికి ముందు ఆయన ఉన్నాడు, ఎల్లప్పుడూ ఉంటాడు.
- దేవుడు సృష్టికర్త—ఆయన సమస్తాన్నీ సృజించాడు.

- దేవుడు సర్వశక్తిమంతుడు—ఆయనకు అన్నిటిపై అధికారం ఉంది, ఆయనకు అన్ని శక్తులూ ఉన్నాయి.
- దేవుడు సర్వజ్ఞాని—ఆయనకు సమస్తమూ తెలుసు.
- దేవుడు సర్వవ్యాపి—ఆయన అన్నిచోట్లా, అన్నివేళలలో ఉన్నాడు. ఆయన సన్నిధికి కాల, స్థల పరిమితులు లేవు.
- దేవుడు ఆత్మ—ఆయన ఆత్మయై ఉన్నాడు, కాని ఆయన వ్యక్తి. ఆయనకు భావనలు, భావోద్వేగాలు ఉన్నాయి.
- దేవుడు అనంతుడు—ఆయనకు పరిమితులు లేవు.
- దేవుడు మార్పులేనివాడు—ఆయన మారడు. మనం ముసలివాళ్ళమౌతాం, కొన్ని వ్యక్తిత్వ గుణాలు పెంపొందుతాయి, కొన్ని మారవచ్చు కూడా. కాని దేవుడు ఎల్లప్పుడూ ఒకేలా వుంటాడు. ఆయన ఎదగాల్సిన అవసరం లేదు.
- దేవుడు సార్వభౌముడు—ఆయనకు నిన్ను, నన్ను సంప్రదించాల్సిన అవసరం లేదు. ఆయన తనకిష్టమైనది చేస్తాడు.
- దేవుడు పరిశుద్ధుడు.
- దేవుడు నీతిమంతుడు.
- దేవుడు న్యాయవంతుడు.
- దేవుడు సత్యవంతుడు.
- దేవుడు ప్రేమగలవాడు.
- దేవుడు దయాళుడు—ఆయన మంచి దేవుడు, ఆయనలోని ఈ స్వభావాన్నే మనం కింది అధ్యాయాలలో చూడబోతున్నాం.

# 3. దేవుని గురించిన ప్రాముఖ్యమైన సత్యాలు

దేవుని గురించి కొన్ని ముఖ్యమైన సత్యాలను కింద చూడండి:

## దేవుని చిత్తం ఎల్లప్పుడూ ఆయన స్వభావానికి అనుగుణంగా ఉంటుంది

దేవుడు ఎవరో మనకు తెలిస్తే, ఆయన చిత్తమేమిటో మనకు తెలుస్తుంది. మనకొరకైన ఆయన చిత్తం ఎన్నటికీ ఆయన స్వభావానికి విరుద్ధంగా ఉండదు. దేవుని చిత్తమేమిటో మనకు తెలియదని మనం కొన్నిసార్లు అంటుంటాం. దానికి కారణం, బహుశా ఆయన ఎవరో మనకు తెలియకపోవడమే. ఉదాహరణకు, పాపములు క్షమించడం దేవుని చిత్తమా కాదా అని తెలుసుకోడానికి మనం ఉపవాసముండి ప్రార్థించం కదా! క్షమించడం ఆయన తత్వం అని ఎరిగి మనం ఆయన్ని సమీపిస్తాం, దేవుడు పాపాన్ని క్షమిస్తాడు. రోగుల విషయంలో కూడా అంతే. స్వస్థ పరచేవాడు కాబట్టి ఆ వ్యాధిగ్రస్తుని స్వస్థపరచడం దేవుని చిత్తం. ఆయన చిత్తం ఎల్లప్పుడూ ఆయన స్వభావానికి అనుగుణంగానే ఉంటుంది, ఎందుకంటే ఆయన చిత్తం ఆయన స్వభావంతో ఎన్నడూ విభేదించదు. కాబట్టి ప్రతి రోగిని స్వస్థపరచడం ఆయన చిత్తమే. "స్వస్థపరచు యెహోవాను నేనే" అని చెప్పడం ద్వారా స్వస్థపరచే దేవునిగా తన స్వభావాన్ని ఆయన మనకి బయలు పరిచాడు.

## తన స్వభావానికి, వ్యక్తిత్వానికి అనుగుణంగానే దేవుడు అన్నిటినీ చేస్తాడు

కాబట్టి, ఆయన ఎవరో మనకు తెలిస్తే, ఆయన ఏమి చేస్తాడో మనం ఎరుగగలం. పెండ్లైనవారికి ఇది బాగా అర్థం అవుతుంది. నా భార్య ఎమీ, నేను ఏమి ఆలోచిస్తున్నానో, ఎలా ప్రవర్తిస్తానో, ఒక నిర్దిష్టమైన పరిస్థితిలో నేనేమి చేస్తానో ముందే చెప్పగలదు, ఎందుకంటే ఆమె నన్ను ఎరిగింది కాబట్టి. కొంతకాలంగా ఆమె నా స్వభావాన్ని, వ్యక్తిత్వాన్ని అర్థం చేసుకుంది. అలాగే దేవుణ్ణి మనం ఎరిగితే, ఆయన ఏమి చేస్తాడో మనకు తెలుస్తుంది. ఆయన ఏమి చేస్తాడు అనేది ఆయన స్వభావం, ఆయన వ్యక్తిత్వానికి అనుగుణంగా ఉంటుంది.

ముందు చెప్పినట్టుగా, బైబిల్ దేవుణ్ణి మనకు బయల్పరుస్తుంది. కాబట్టి దేవుడు ఎవరో—ఆయన స్వభావం, వ్యక్తిత్వం ఏమిటో—తెలుసుకోడానికి బైబిల్ చదవడం మనకు అవసరం.

## తన స్వభావానికి, వ్యక్తిత్వానికి విరుద్ధంగా దేవుడు ఏమీ చెప్పడు లేక చెయ్యడు

"నేను సత్యవంతుణ్ణి కాని అప్పుడప్పుడూ అబద్ధాలు చెప్తాను" అని దేవుడు ఎన్నడూ చెప్పడు. అలాగే "నేను మంచి దేవుడినే కాని కొన్నిసార్లు చెడ్డపనులు చేస్తుంటాను" అని కూడా చెప్పలేడు. కాబట్టి ఆయన తన స్వభావానికి విరుద్ధంగా ఏదీ చేయడు. కాబట్టి ఈ విషయం మనం వినేది దేవుడు

చెప్తున్నాడా, సాతాను చెప్తున్నాడా లేక మననుండి వచ్చేదా అని తెలుసుకోవడాన్ని సులభం చేస్తుంది. ఇది కనిపెట్టడం చాలా సులువు, మనం వినేది ఆయన స్వభావానికీ, వ్యక్తిత్వానికీ అనుగుణంగా ఉంటే, అప్పుడు అది దేవుని నుండి వచ్చిందే. ఒకవేళ అది ఆయన స్వభావానికి విరుద్ధంగా ఉంటే, అప్పుడు అది దేవుని నుండి వచ్చింది కాదు. కాబట్టి ఆయన ఎవరో/ఎలాంటివాడో మనకు తెలిస్తే, ఆయన చెప్పేది, చేసేది మనం ఎరుగగలుగుతాం.

## దేవుని శక్తి అపరిమితమైనది, అయినప్పటికీ దేవుడు చేయని కొన్ని విషయాలు ఉన్నాయి.

తాను కొన్ని విషయాలు అస్సలు చేయనని దేవుడు ప్రకటించాడు. ఉదాహరణకు:

- దేవుడు తన్ను తాను ఎరుగననలేడు (2తిమోతి 2:13).
- ఆయన అబద్ధమాడనేరడు (తీతు 1:2).
- ఆయన పాపం చేయలేడు (యాకోబు 1:13).

ఇవి ఆయన చేయలేడు. ఎందుకంటే ఇవి ఆయన స్వభావానికి విరుద్ధమైనవి. ఆయన ఎన్నడూ విశ్వాస్యత విడువలేడు, అబద్ధమాడలేడు లేక ప్రేమించకుండా ఉండలేడు.

## దేవుడు తాను మనుషులకు ఇచ్చిన స్వేచ్ఛాపూర్వక చిత్తాన్ని ఎన్నడూ కొట్టివేయడు

తన సార్వభౌమతలో, మన స్వేచ్ఛాపూర్వక చిత్తాన్ని, అంటే మంచిగాని, చెడుగాని చేయడానికి మనం ఎంచుకునే స్వేచ్ఛను, అధిగమించకూడదని ఎంచుకున్నాడు. అందువల్లే ఆదాము హవ్వలు పాపం చేస్తున్నపుడు ఆయన వారిని ఆపలేదు. దేవుడు మన స్వేచ్ఛాచిత్తాలను అధిగమిస్తే, మనం మనుషులం కాక రోబోలం అయ్యేవారం. దేవుడు రోబోలను సృజించలేదు. ఆయన మనుషులను తన స్వంత పోలిక చొప్పున సృజించి, వారికి స్వచిత్తాన్ని ఇచ్చాడు. ఆయన ఎన్నడూ మన స్వేచ్ఛాచిత్తాన్ని, అంటే 'ఎంచుకోవడానికి మనకున్న స్వేచ్ఛను` అధిగమించడు. ఆయన మనలను ప్రభావితం చేస్తాడు, సరిచేస్తాడు, బోధిస్తాడు, నడిపిస్తాడు, మనలో కార్యం చేస్తాడు, తన వాక్యమునిచ్చి తన ఆత్మతో బలపరుస్తాడు గాని ఎన్నడూ మనం చేసుకోవాల్సిన ఎంపికను ఆయన చేయడు. అందువల్లే దేవుడు మనుషులను నరకంలోకి వెళ్ళడానికి అనుమతిస్తాడు. అందరూ రక్షణ పొందాలనేది ఆయన చిత్తం, కాని మనుషులు ఇంకా నరకానికి వెళ్ళడానికే ఎంచుకుంటున్నారు. కొందర్ని నరకానికి వెళ్ళమనీ, మరికొందర్ని పరలోకానికి వెళ్ళమనీ ఎన్నడూ చెప్పలేదు. అలా చేస్తే అది పక్షపాతమౌతుంది. మనుషులు ఎంపిక చేసుకుంటారు. కాబట్టి దేవుడు అన్నిటినీ తన స్వాధీనంలో ఉంచుకున్నాడు అని మనం అన్నప్పుడు, సామాన్యంగా అన్నీ ఆయన స్వాధీనంలోనే ఉన్నాయని అర్థం. కాని నిర్దిష్టంగా చెప్పాలంటే, మన స్వేచ్ఛాచిత్తం లేక భూమిమీద మనం చేసుకునే ఎంపికలు దేవుని స్వాధీనంలో లేవు. మనం నిజంగా బుద్ధిహీనమైన లేక నాశనకరమైనది చేయడానికి నిర్ణయించుకుంటే - అది మన ఇష్టమే.

# 4. దేవుడు మంచి దేవుడు

దేవుని గురించి బైబిల్ బయల్పరచే అనేక విషయాలలో, లేఖనాలంతటా ఒక తిరుగులేని సత్యం పునరావృతమౌతూ ఉంది—దేవుడు మంచి దేవుడు.

**కీర్తన 34:8**

**యెహోవా ఉత్తముడని రుచి చూచి తెలిసికొనుడి. ఆయనను ఆశ్రయించు నరుడు ధన్యుడు!**

**కీర్తన 100:5**

**యెహోవా దయాళుడు. ఆయన కృప నిత్యముండును. ఆయన సత్యము తరతరములుండును.**

**కీర్తన 107:1,8**

**1 యెహోవా దయాళుడు. ఆయనకు కృతజ్ఞతాస్తుతులు చెల్లించుడి. ఆయన కృప నిత్యముండును.**

**8 ఆయన కృపను బట్టియు నరులకు ఆయన చేయు ఆశ్చర్య కార్యములను బట్టియు వారు యెహోవాకు కృతజ్ఞతా స్తుతులు చెల్లించుదురు గాక.**

సాధారణంగా అన్ని విషయాలూ అద్భుతంగా జరిగిపోతుంటే మనం దేవుని స్తుతించి, ఆయన మంచితనానికి కృతజ్ఞతా స్తుతులు చెల్లిస్తాం. అయితే పరిస్థితులు “అంతగా బాగోకపోతే”, దేవుడు మంచివాడుగా లేడు అని భావించడం మొదలెడతాం. ఉదయకాలాన రెండుగంటలు ప్రార్థన చేస్తే, ఆ రోజు దేవుడు మన విషయంలో చాలా మంచిగా ఉంటాడనే భావనతో ఉంటాం. తరువాత రోజు కొద్ది నిమిషాలే ప్రార్థన చేస్తే, ఆయన మన పట్ల మంచిగా ఉండకపోవచ్చని భావించడానికి మొగ్గు చూపుతాం. ఏదోక సమయంలో మనందరమూ, దేవుని మంచితనం మనం ఎంతసేపు ప్రార్థన చేశామనే దానిపై ఆధారపడి వుంటుందని ఆలోచించే తప్పు చేస్తాం. కాని దేవుడు మంచివాడు కాబట్టి ‘మనం ప్రార్థన చేసినా చేయకపోయినా’ మంచివాడుగానే ఉంటాడు.

మనలో కొందరు, దేవుడు క్రైస్తవులకు మాత్రమే మంచివాడుగా ఉంటాడని భావిస్తారు కాని లేఖనాలు చెప్పేది వేరు:

**కీర్తన 145:8-9**

**8 యెహోవా దయాదాక్షిణ్యములు గలవాడు. ఆయన దీర్ఘశాంతుడు, కృపాతిశయము గలవాడు.**

**9 యెహోవా అందరికి ఉపకారి. ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీదనున్నవి.**

దేవుడు అందరికీ మంచివాడు, మనలను హింసించేవారికి కూడా. చర్చికి వెళ్ళేవాడికి మాత్రమే కాదు, పాపికి కూడా దేవుడు మంచివాడే!

**మత్తయి 5:45**
**ఆయన చెడ్డవారి మీదను మంచివారి మీదను తన సూర్యుని ఉదయింపజేసి, నీతిమంతుల మీదను, అనీతిమంతుల మీదను వర్షము కురిపించు చున్నాడు.**

అందువల్లనే తమ జీవితాన్ని గందరగోళం చేసుకున్న పాపుల కోసం కూడా మనం ప్రార్థించి, వారిపై ఆయన కృపను కుమ్మరించమని దేవుని అడగవచ్చు. దేవుడు అందరికీ మంచివాడు. పాపి పైకి దేవుని మంచితనం రావడం కోసం అతడు సంఘానికి రావడానికి ముందు తనను తాను శుద్ధి చేసుకోని, తన ప్రవర్తన సరి చేసుకోవాలని చెప్పాల్సిన అవసరం లేదు. దేవుడు "అందరికి ఉపకారి, ఆయన కనికరములు ఆయన సమస్త కార్యముల మీద నున్నవి" (కీర్తన 145:9). పాపిని తానున్న స్థితిలోనే "పాపం, గందరగోళం, ఇంకా... ఆ పరిస్థితిలోనే దేవుని దగ్గరకు రానీయండి" దేవుని దయాళుత్వం అతనిని మారుమనస్సుకు నడిపిస్తుంది (రోమా 2:4).

దేవుడు మంచివాడు కాబట్టి, మనకు మంచిచేయాలని ఆశిస్తాడు. "నేను మంచి దేవుడనే కాని నీకు చెడు జరగాలని ఆశిస్తాను" అని ఆయన తనతో తాను విభేదించడు. ఆయన చెప్పేవి, చేసేవి, ఆశించేవి అన్నీ, అన్నివేళలా మంచివే.

## దేవుడు మంచివాడు కాబట్టి, ఆయన ధారాళముగా ఇస్తాడు

**మత్తయి 7:7-11**
**7 అడుగుడి, మీకియ్యబడును; వెదకుడి మీకు దొరకును; తట్టుడి మీకు తీయబడును.**
**8 అడుగు ప్రతివాడును పొందును, వెదకువానికి దొరకును, తట్టువానికి తీయబడును.**
**9 మీలో ఏ మనుష్యుడైనను తన కుమారుడు తన్ను రొట్టెను అడిగిన యెడల వానికి రాతినిచ్చునా? చేపను అడిగిన యెడల పామునిచ్చునా?**
**10 మీరు చెడ్డవారై యుండియు మీ పిల్లలకు మంచి యీవులనియ్య నెరిగియుండగా**
**11 పరలోకమందున్న మీ తండ్రి తన్ను అడుగువారికి అంతకంటె ఎంతో నిశ్చయముగా మంచి యీవులనిచ్చును.**

భూలోకంలో ఉన్న తండ్రి తన పిల్లలకు మంచివాటిని ఇవ్వగలిగితే, దేవుని తండ్రి హృదయాన్ని మీరు తక్కువ అంచనా వేయకండి. దేవుడు అత్యున్నత తండ్రి. చెడ్డవారమైన మనమే మన పిల్లలపట్ల అంత ప్రేమ, శ్రద్ధ కనపరిస్తే, అత్యంత గొప్పవాడైన దేవుడు తన పిల్లలకు తప్పకుండా మంచివే ఇస్తాడని నేను నమ్మకంగా చెప్పగలను.

**యాకోబు 1:17**

**శ్రేష్ఠమైన ప్రతి యీవియు, సంపూర్ణమైన ప్రతి వరమును, పరసంబంధమైనదై, జ్యోతిర్మయుడగు తండ్రి యొద్ద నుండి వచ్చును; ఆయన యందు ఏ చంచలత్వమైనను గమనాగమనముల వలన కలుగు ఏ ఛాయయైనను లేదు.**

**కీర్తన 84:11**

**దేవుడైన యెహోవా సూర్యుడును కేడెమునై యున్నాడు. యెహోవా కృపయు ఘనతయు అనుగ్రహించును. యథార్థముగా ప్రవర్తించు వారికి ఆయన యే మేలును చేయక మానడు.**

దేవుడు మంచివి, పరిపూర్ణమైన వరములను ఇచ్చేవాడు. ఆయన మంచివాటిని మనకివ్వకుండా ఉండడు.

# 5. అదృశ్య దేవుని నిజమైన స్వరూపం యేసు క్రీస్తు

**కొలస్సీ 1:15**

**ఆయన అదృశ్యదేవుని స్వరూపియై...**

**2 కొరింథీ 4:4**

**దేవుని స్వరూపియై యున్న క్రీస్తు...**

**హెబ్రీ 1:3-4**

**3 ఆయన దేవుని మహిమ యొక్క తేజస్సును, ఆయన తత్వము యొక్క మూర్తిమంతమునై యుండి, తన మహత్తుగల మాటచేత సమస్తమును నిర్వహించుచు, పాపముల విషయములో శుద్ధీకరణము తానే చేసి, దేవదూతలకంటె ఎంత శ్రేష్టమైన నామము పొందెనో వారికంటె అంత శ్రేష్ఠుడై**
**4 ఉన్నత లోకమందు మహామహుడగు దేవుని కుడిపార్శ్వమున కూర్చుండెను.**

యేసు దేవుని వ్యక్తిత్వానికి, ఆయన చిత్తానికి, ఆయన మనస్సుకు, ఆయన భావనలన్నిటికీ ఖచ్చితమైన ప్రతిరూపం. యేసు భూమిపై నడచినపుడు, ఆయన చేసినదానిలో చెడు ఎన్నడూ లేదు. రోగులు ఆయన వద్దకు వచ్చినపుడు, ఆయన ఎన్నడూ వారిని వెళ్ళిపొమ్మనలేదు గాని వారందరినీ స్వస్థపరిచాడు. వారి భౌతిక అవసరాలు తీర్చడానికి రొట్టెలను, చేపలను వృద్ధిచేసి ప్రజలకు ఆహారం ఇచ్చాడు. అలా ఆయన దేవుడు ఎలాంటివాడో చూపి, ఆయన మన ఇహలోక జీవితాలపై ఆసక్తి కలిగి యున్నాడని చూపాడు.

**మత్తయి 15:22**

**ఇదిగో ఆ ప్రాంతముల నుండి కనాను స్త్రీ యొకతె వచ్చి- ప్రభువా, దావీదు కుమారుడా, నన్ను కరుణింపుము; నా కుమార్తె దయ్యముపట్టి, బహు బాధపడుచున్నదని కేకలు వేసెను.**

**మత్తయి 20:30**

**ఇదిగో త్రోవప్రక్కను కూర్చున్న యిద్దరు గ్రుడ్డివారు యేసు ఆ మార్గమున వెళ్ళుచున్నాడని విని- ప్రభువా, దావీదు కుమారుడా, మమ్ము కరుణింపుమని కేకలు వేసిరి.**

కనాను స్త్రీ, ఇద్దరు గుడ్డివారు, తమను కరుణించమని, తమపై దయచూపుమని కేకలు వేశారు. ఆయన దయతో వారి అవసరాలను తీర్చాడు, వారు స్వస్థత పొందారు. యేసు అదృశ్య దేవుని స్వరూపం, దేవుడు ఎవరో తెలిపే అసలైన ప్రతినిధి. మనం కూడా దేవుని కరుణించమని కోరి, అనుదినం ఆయన దయను అనుభవించవచ్చు.

### ఈ విషయాలను గుర్తుంచుకోండి:

- దేవుని చిత్తం ఎల్లప్పుడూ ఆయన ఎవరో, అంటే ఆయన స్వభావానికి అనుగుణంగా ఉంటుంది.

కాబట్టి ఆయన ఎవరో నీవు ఎరిగితే, ఆయన చిత్తమేమిటో నీకు తెలుస్తుంది. దేవుని చిత్తమేదో భయంకరమైనది అన్నట్టుగా కొందరు భయపడిపోతూ ఉంటారు. దేవుని చిత్తానికి లోబడడం నీ జీవితంలో జరిగే శ్రేష్టమైన విషయం, ఎందుకంటే నీ విషయంలో ఆయన చిత్తం ఎల్లప్పుడూ మంచిది. సంతోషించు!

- తన స్వభావానికి, వ్యక్తిత్వానికి అనుగుణంగానే దేవుడు సమస్తమును చేస్తాడు.

కాబట్టి ఆయన ఎవరో నీవు ఎరిగితే, ఆయన ఏమి చేస్తాడో నీవు తెలుసుకుంటావు. దేవుడు మంచికార్యాలే చేస్తాడని నీవు ధైర్యంగా చెప్పగలవు. ఆయన నిన్ను తప్పకుండా గద్దిస్తాడు, సరిచేస్తాడు కాని అదంతా నీ మంచి/మేలు కోసమే.

- తన స్వభావానికి, వ్యక్తిత్వానికి విరోధంగా లేక ఒకదానికొకటి విరుద్ధంగా ఉన్న విషయాలను దేవుడు చెప్పడు, చేయడు.

దేవుడు ఎన్నడూ నీ గురించి చెడ్డ విషయాలు చెప్పడు లేదా "నీవు నరకానికి పోతావ్" అని ప్రవచించడు. ఆయన మంచి విషయాలు మాత్రమే చెబుతాడు, మంచినే చేస్తాడు. దేవుడు నీకు చెడుచేయలేనంత మంచివాడు, పొరపాటు చేయలేనంత జ్ఞాని, అబద్ధం చెప్పలేనంత సత్యవంతుడు, నిన్ను కింద పడనీయనంత శక్తిమంతుడు.

## కాని దేవుడు మంచివాడైతే, ఈ లోకంలో చెడు విషయాలు ఎందుకు జరుగుతున్నాయి?

వరదలు, తుఫానులు వంటి ప్రకృతి వైపరీత్యాల వల్ల, ఇంకా టెర్రరిస్టు కార్యకలాపాలు, పట్టణాల్లో నేరాలు వంటి అనేక కారణాల చేత ప్రజలు మరణిస్తున్నారని వార్తాపత్రికలు ప్రతిరోజు మనకు తెలియజేస్తున్నాయి. కాబట్టి, దేవుడు మంచి దేవుడైతే, ఈ చెడు విషయాలు ఎందుకు జరుగుతున్నాయి? పైగా మంచివారికి చెడు ఎందుకు జరుగుతుంది?

దేవుడు మంచి దేవుడు కాని ఒక చెడ్డ అపవాది (సాతాను) భూమి మీద ఉన్నాడు. చెడ్డ ప్రభావం చూపుతూ, చెడును ఆరంభిస్తూ తిరిగేవాడు అపవాది. బాధాకరమైన విషయం ఏమిటంటే, ప్రజలు తెలిసో తెలియకో సాతాను ప్రతినిధులుగా మారి, ఈ భూమిమీద చెడును జరిగిస్తున్నారు. ఆదాము పాపం ద్వారా అపవాది ఈ లోకంలోనికి ప్రవేశాన్ని సంపాదించాడు. భూమి ఆదాముకు అప్పగించ బడింది, దేవునికి అవిధేయత చూపడం ద్వారా ఆదాము భూమిని సాతానుకు అప్పగింతపెట్టాడు. అయితే, ఇది కొంత కాలం వరకే. అందువల్లే అపవాది భూమి మీద ప్రస్తుతం వేగంగా పనిచేస్తున్నాడు (ప్రక 12:12). సాతాను ఆధిపత్యం ముగిసే "కాలము" (మత్తయి 8:29) వస్తుంది, వాని దయ్యములు భూమిమీద నుండి వెళ్ళగొట్టబడతాయి. సాతాను, వాని దయ్యములను గూర్చి దేవుని ప్రణాళికను ప్రకటన గ్రంథం బయల్పరుస్తుంది (ప్రక 20:10,14).

**లూకా 8:22-25**

**22 మరియొకనాడు ఆయన తన శిష్యులతో కూడ ఒక దోనె యెక్కి- సరస్సు అద్దరికి పోదమని వారితో చెప్పగా, వారు ఆ దోనెను త్రోసి బయలుదేరిరి.**

**23 వారు వెళ్ళుచుండగా ఆయన నిద్రించెను. అంతలో గాలివాన సరస్సు మీదికి వచ్చి దోనె నీళ్ళతో నిండినందున వారు అపాయకరమైన స్థితిలో ఉండిరి.**

**24 గనుక ఆయన యొద్దకు వచ్చి 'ప్రభువా ప్రభువా, నశించిపోవుచున్నామని' చెప్పి ఆయనను లేపిరి. ఆయన లేచి గాలిని నీటిపొంగును గద్దింపగానే అవి అణగి నిమ్మళమాయెను.**

**25 అప్పుడాయన - మీ విశ్వాసమెక్కడ అని వారితో అనెను. అయితే వారు భయపడి - ఈయన గాలికిని, నీళ్ళకును ఆజ్ఞాపింపగా అవి లోబడుచున్నవే; ఈయన ఎవరో అని యొకనితో నొకడు చెప్పుకొని ఆశ్చర్యపడిరి.**

యేసు ఆయన శిష్యులు ఒక తుపాను మధ్యలో ఉన్నారు (లూకా 8:22-25). సాధారణ పరిస్థితిలో శిష్యులు తాము చేయగలిగింది చేశారు. పరిస్థితి చేయిదాటిపోగానే, తాము నీళ్ళలో మునిగిపోతామని వారు భావించగానే, వారు యేసును నిద్రలేపారు. అంతేగానీ తాము తుపానులో మరణించడం తండ్రి చిత్తమని నమ్మి, చివరి ప్రార్ధన చేయడానికి యేసు లేవలేదు! దాని బదులుగా నావముందుకు ఆయన ధైర్యముగా వెళ్ళి, గాలిని, తుపానును గద్దించాడు, వెంటనే అవి నిమ్మళమైపోయాయి. ఇక్కడొక ప్రశ్న రావాలి - తుపానును రప్పించిందెవరు? దేవుడా లేక అపవాదా లేక ప్రకృతా?

దేవుడు అయ్యే అవకాశం లేదు. ఎందుకంటే, దేవుడైతే యేసు దేవుని చిత్తానికి విరోధంగా పోరాడినట్లు అవుతుంది. అయితే అపవాది లేక ప్రకృతి చేసింది అయ్యుండాలి. దేవుడు కొన్ని నియమాలను విధించాడు. గాలిలోకి విసిరిన ఆపిల్ గురుత్వాకర్షణ శక్తిని బట్టి కిందపడుతుంది గానీ, దేవుడు ఆపిల్‌ను కిందకు తోయడం బట్టి కాదు. ఆయన కొన్ని ప్రాకృతిక నియమాలను స్థాపించాడు. కాని సాతాను ప్రాకృతిక మూలకాలను వాడుకోగలడు. యోబు 1-2 అధ్యాయాలలో, సాతాను దేవుని సన్నిధిలో నుండి వెళ్ళి, యోబు కుటుంబాన్ని, ఆస్తిని నాశనం చేయడానికి కొన్ని ప్రాకృతిక విధానాలను వాడుకున్నాడు అని మనం చదువుతాం. జరిగే విలయాలకు దేవుణ్ణి నిందించవద్దు,

ఎందుకంటే ఆయన ఎల్లవేళలా మంచివాడు. ఈ విపత్తులకు అపవాది లేక ప్రకృతి నియమాలు కారణం కావచ్చు.

## దేవుడు ఒకరోజు మంచివాడుగా, మరొకరోజు చెడ్డవాడుగా ఉండడు. ఆయన ఎల్లప్పుడూ మంచివాడుగానే ఉంటాడు.

యేసు తుపానును గద్దించినపుడు, తన శిష్యుల వైపు తిరిగి, ఆ రోజు వాళ్ళు చర్చికి ఎందుకు వెళ్ళలేదు అని గద్దించలేదు. ఆయన వారిని "మీ విశ్వాసమెక్కడ?" అని ప్రశ్నించాడు. రేగుతున్న తుపానులో కూడ, వారు లేచి తమ విశ్వాసమును బట్టి తుపానుపై అధికారాన్ని తీసుకోగలరని ఆయనకు తెలుసు. అలాగే మనలో కొందరు తమ జీవితాలలో తుపానులగుండా వెళ్తున్నవారు, వాటినిబట్టి దేవుణ్ణి నిందిస్తూ ఉండవచ్చు. దేవుణ్ణి నిందించడం ఆపండి! వాటిపై అధికారాన్ని తీసుకుని, మన మంచి దేవునిపై ఉన్న విశ్వాసంతో వాటిని అణచివేస్తున్నామని చెప్పడానికై లేచి నిలబడదాం. తుపానులు తెచ్చి మన జీవితాలను ముంచడానికి ప్రయత్నించేది మన మంచి దేవుడు కాదు. భూమి మీద ఉండడానికి దేవుడు అపవాదిని కొంతకాలం వరకు అనుమతించాడు, కాని ఆయన మనలను ఎడబాయలేదు, నిస్సహాయులుగా విడువలేదు. మనకు దేవుడు విశ్వాసాన్ని, ధరించడానికి సర్వాంగ కవచాన్ని, విజయవంతమైన క్రైస్తవ జీవితాలు గడిపేందుకు తన వాక్యాన్ని ఇచ్చాడు.

దేవుడు న్యాయవంతుడు కూడా కాబట్టి, న్యాయం, తీర్పు అనేవి కూడా ఉన్నాయి. కాని అవి మనం దేవుని ధర్మశాస్త్రాన్ని ఉల్లంఘించి, ఆయన సరిహద్దుల బయట తిరిగినప్పటి సమయానికే ఉంటాయి.

ఆయన ఏమై ఉన్నాడో దాన్నిబట్టి మనమాయనను ఆరాధించాలని దేవుడు కోరుతున్నాడు (ఆయన ఏమై ఉన్నాడో దానికై ఆయనను స్తుతించి కృతజ్ఞతా స్తుతులు చెల్లించాలని). ఆయన ఉన్నట్టుగానే మనం జీవించాలని (ఆయన పరిశుద్ధుడు, కాబట్టి మనం పరిశుద్ధులుగా ఉండాలి; ఆయన మంచివాడు కాబట్టి మనం ఒకరికొకరం మంచివారుగా ఉండాలి; మన జీవిత విధానాలు, ప్రవర్తన మన మంచి దేవుణ్ణి అనుసరించేలా ఉండాలి), ఆయన ఎవరో ఆ పరిపూర్ణతను మనం అనుభవించాలని (ఆయన పరిపూర్ణతను మనం పొందాలని) ఆయన కోరిక. "ఆయన పరిపూర్ణతలో నుండి మనమందరము కృప వెంబడి కృపను పొందితిమి" (యోహాను 1:16).

మన జీవితాలలో దేవుని మంచితనాన్ని మనం అనుభవించవచ్చు. "నేను బ్రదుకు దినములన్నియు కృపాక్షేమములే నా వెంట వచ్చును" (కీర్తన 23:6).

# ఆల్ పీపుల్స్ చర్చ్‌తో భాగస్వాములు కండి

ఆల్ పీపుల్స్ చర్చ్ ఒక స్థానిక సంఘంగా తన పరిధిని మించి ఇండియా అంతటా, ముఖ్యంగా ఉత్తర ఇండియా వరకు తన పరిచర్యను జరిగిస్తున్నది. మా ప్రత్యేక దృష్టి (ఎ) నాయకులను బలోపేతం చేయడం, (బి) సంఘాల్లోని యువతను పరిచర్యకు సిద్ధపరచడం, (సి) క్రీస్తు శరీరమైన సంఘాన్ని వృద్ధిపరచడం. యౌవనస్తుల కోసం అనేక శిక్షణా సెమినార్లు, క్రైస్తవ నాయకుల కాన్ఫరెన్సులు సంవత్సరం అంతటా జరిగిస్తుంటాము. అవే కాక, విశ్వాసులను వాక్యంలో, ఆత్మలో బలోపేతం చేయాలనే లక్ష్యంతో వేల సంఖ్యలో మా ప్రచురణలు ఇంగ్లీషులో, ఇతర భారతీయ ప్రాంతీయ భాషల్లో ఉచితంగా పంపిణీ చేస్తున్నాము.

ఒకేసారి లేక ప్రతి నెలా క్రమంగా కొంత కానుక పంపించడం ద్వారా మాతో ఆర్థికంగా భాగస్వాములు కావలసిందిగా మిమ్మల్ని ఆహ్వానిస్తున్నాము. మన దేశంలో జరుగుతున్న ఈ గొప్ప పరిచర్యకు సహాయంగా మీరు పంపే కానుక ఎంత అయినా కృతజ్ఞతతో స్వీకరించ బడుతుంది.

మీరు మీ కానుకని చెక్కు ద్వారా లేక బ్యాంక్ డ్రాఫ్ట్ ద్వారా, “ఆల్ పీపుల్స్ చర్చ్, బెంగళూరు” పేరున మా ఆఫీసు అడ్రసుకు పంపించవచ్చు. లేక నేరుగా బ్యాంక్ ట్రాన్స్‌ఫర్ ద్వారా మా బ్యాంక్ ఎక్కౌంట్‌లో జమ చేయవచ్చు.

గమనిక: ఇండియాలోని బ్యాంక్ ఎక్కౌంట్‌ల ద్వారా పంపే కానుకలను మాత్రమే ఆల్ పీపుల్స్ చర్చ్ స్వీకరించగలదు. మీరు మీ కానుక పంపేటప్పుడు మీకిష్టమైతే ఎపిసి పరిచర్యలో ఏ విభాగంలో దానిని వాడాలని మీరు కోరుతున్నారో దానిని మాకు తెలియజేయవచ్చు. ఇతర వివరాల కోసం దయచేసి మా వెబ్‌సైట్ ***apcwo.org/give*** లో చూడవచ్చు.

మీకు వీలైనప్పుడల్లా మాకోసం, మా పరిచర్య కోసం ప్రార్థించడం మరచిపోవద్దు.

మీకు మా కృతజ్ఞతలు, దేవుడు మిమ్మల్ని దీవించును గాక !

# FREE PUBLICATIONS

A Church in Revival*
A Real Place Called Heaven
A Time for Every Purpose
Ancient Landmarks*
Baptism in the Holy Spirit
Being Spiritually Minded and Earthly Wise
Biblical Attitude Towards Work
Breaking Personal and Generational Bondages
Change*
Code of Honor
Divine Favor*
Divine Order in the Citywide Church
Don't Compromise Your Calling*
Don't Lose Hope
Equipping the Saints
Foundations (Track 1)
Fulfilling God's Purpose for Your Life
Giving Birth to the Purposes of God*
God Is a Good God
God's Word—The Miracle Seed*
How to Help Your Pastor
Integrity
Kingdom Builders
Laying the Axe to the Root
Living Life Without Strife*
Marriage and Family
Ministering Healing and Deliverance
Offenses—Don't Take Them
Open Heavens*
Our Redemption
Receiving God's Guidance
Revivals, Visitations and Moves of God
Shhh! No Gossip!
Speak Your Faith *
The Conquest of the Mind
The Father's Love
The House of God
The Kingdom of God
The Mighty Name of Jesus *
The Night Seasons of Life
The Power of Commitment*
The Presence of God
The Redemptive Heart of God
The Refiner's Fire
The Spirit of Wisdom, Revelation and Power*
The Wonderful Benefits of speaking in Tongues
Timeless Principles for the Workplace
Understanding the Prophetic
Water Baptism
We Are Different*
Who We Are in Christ
Women in the Workplace
Work Its Original Design

PDF versions of all the above books are available for free download from our church website at **apcwo.org/books**. Many of these books are also available in other languages. To request your free copy of these books, please send an email to **bookrequest@apcwo.org**
*Available only as PDF

Also visit our church website for free Audio and Video sermons, Sermon notes (**apcwo.org/sermons**), and many other resources you can use.

# ఆల్ పీపుల్స్ చర్చ్ గురించి

ఆల్ పీపుల్స్ చర్చ్ (ఎపిసి)లో బెంగళూరు నగరంలో మేము ఉప్పుగా, వెలుగుగా ఉంటూ, ఇండియా దేశానికీ, ఇతర ప్రపంచ దేశాలకూ ఒక స్వరంగా పనిచేయాలని మా దర్శనం.

ఎపిసి లో సంపూర్ణమైన, రాజీపడని దేవుని వాక్యాన్ని పరిశుద్ధాత్మ అభిషేకం, నడిపింపు ద్వారా అందించాలన్నది మా దృఢమైన తీర్మానం. మధురమైన సంగీతం, సృజనాత్మకమైన బోధన, అత్యంత నైపుణ్యంతో కూడిన వాదనలు, సమకాలీన పరిచర్య విధానాలు, అత్యాధునిక సాంకేతిక నైపుణ్యం, ఇవేవీ దైవాభిషేకంతో, పరిశుద్ధాత్మ సూచనలతో, ఆశ్చర్యకార్యాలతో, సూచకక్రియలతో, పరిశుద్ధాత్మ వరాల కుమ్మరింపుతో (1కొరింథీ 2:4-5; హెబ్రీ 2:3-4) కూడిన వాక్య ప్రకటనకు ప్రత్యామ్నాయాలు కానేరవని మేము నమ్ముతున్నాము. మా ప్రధానాంశం యేసు ! మా వస్తువు దేవుని వాక్యం ! మా విధానం పరిశుద్ధాత్మ శక్తి ! మా భారం ప్రజలు ! మా గమ్యం క్రీస్తులోకి పరిపక్వత !

మా ప్రధాన కార్యాలయం బెంగళూరులో ఉంది. ఇండియాలోని ఇతర ప్రాంతాల్లో మా కార్యాలయాలు ఉన్నాయి. ఆల్ పీపుల్స్ చర్చ్బ్రాంచిలు ఎక్కడెక్కడ ఉన్నాయి అనే సమాచారం కోసం మా వెబ్సైట్ **www.apcwo.org/locations** . చూడండి, లేక <u>**contact@apcwo.org**</u>. కి ఒక ఇమెయిల్ పంపండి.

# నిన్ను ప్రేమిస్తున్న దేవుడు నీకు తెలుసా?

సుమారు 2000 సంవత్సరాలకు ముందు, దేవుడు ఈ లోకంలోకి ఒక మనిషిగా వచ్చాడు. ఆయన పేరు యేసు. ఆయన పరిపూర్ణంగా పాపరహిత జీవితాన్ని జీవించాడు. యేసు శరీరధారియైన దేవుడు కాబట్టి, ఆయన చెప్పినవన్నీ, చేసినవన్నీ మనకు దేవుణ్ణి బయలుపరిచాయి. ఆయన మాట్లాడిన మాటలు సాక్షాత్తు దేవునివే. ఆయన చేసిన పనులన్నీ దేవుని కార్యాలే. యేసు భూమిమీద అనేక అద్భుతాలు చేశాడు. ఆయన రోగులను, శ్రమలో ఉన్నవారిని బాగుచేశాడు. ఆయన గుడ్డివారి కన్నులు తెరిచాడు, చెవిటివారికి వినికిడినిచ్చాడు, కుంటివారిని నడిపించాడు, ప్రతి విధమైన వ్యాధిని, రోగాన్ని స్వస్థపరచాడు. కొద్ది రొట్టెలను అత్యధికంగా చేసి ఆకలితో ఉన్నవారిని అద్భుతంగా పోషించాడు, తుపానులను అణచాడు, ఇంకా అనేక అద్భుతకార్యాలు చేశాడు.

**ఈ కార్యాలన్నీ దేవుడు మంచి దేవుడనీ, ప్రజలు బాగుండాలని, సంపూర్ణులుగా, ఆరోగ్యంగా, సంతోషంగా ఉండాలని కోరేవాడనీ బయల్పరుస్తున్నాయి. దేవుడు ప్రజల అవసరాలు తీర్చాలని కోరుతున్నాడు.**

కాబట్టి దేవుడు మానవునిగా మారి మన లోకంలోకి రావాలని ఎందుకు నిర్ణయించుకుంటాడు? యేసు ఎందుకు వచ్చాడు?

మనందరమూ పాపం చేసి, మనల్ని సృజించిన దేవుని యెదుట అంగీకృతం కాని పనులు చేశాము. పాపానికి పర్యవసానాలుంటాయి. పాపం దేవునికి మనకు మధ్య దాటలేని గొప్ప గోడలాగా ఉంది. పాపం దేవుని నుండి మనలను వేరుచేస్తుంది. మనలను సృష్టించిన వానిని ఎరుగకుండా, ఆయనతో అర్థవంతమైన అనుబంధంలో ఉండకుండా అడ్డుకుంటుంది పాపం. కాబట్టి మనలో అనేకులు ఈ ఖాళీని అనేకమైన వాటితో నింపుకోవడానికి ప్రయత్నిస్తుంటాం.

మన పాపానికి మరొక ఫలితం, దేవుని నుండి శాశ్వతంగా వేరుకావడం. దేవుని న్యాయస్థానంలో పాపానికి శిక్ష మరణం. మరణం అంటే దేవునితో నిత్యమూ వేరై నరకానికి వెళ్ళడం.

కాని శుభవార్త ఏమిటంటే, మనం పాపం నుండి విడిపించబడి దేవుని దగ్గరకు వెళ్ళగలం. "పాపము వలన వచ్చు జీతము మరణము, అయితే దేవుని కృపావరము మన ప్రభువైన క్రీస్తు యేసు నందు నిత్యజీవము" అని బైబిల్ చెబుతుంది (రోమా 6:23). తాను సిలువ మీద మరణించినప్పుడు, సర్వలోక పాపముల కోసం యేసు వెల చెల్లించాడు. మూడురోజుల తర్వాత ఆయన తిరిగి లేచినప్పుడు, తనను తాను సజీవునిగా అనేకులకు కనపరచుకొని, తిరిగి పరలోకానికి వెళ్ళాడు.

దేవుడు ప్రేమ, దయగల దేవుడు. ఏ ఒక్కరూ నరకంలో నశించిపోవడానికి ఆయన ఇష్టపడడు. అందుకే ఆయన వచ్చాడు. మానవ జాతికంతటికీ పాపం నుండి, దాని నిత్యశిక్ష నుండి విడుదల కోసం మార్గాన్ని ఏర్పరచడానికి. ఆయన పాపులను రక్షించడానికి వచ్చాడు- నీవంటి, నావంటి వారిని పాపము నుండి, నిత్యమరణం నుండి విడిపించడానికి.

ఈ ఉచితమైన పాప క్షమాపణ పొందడానికి, మనం ఒక్క పనిచేస్తే చాలని బైబిల్ చెబుతుంది- ప్రభువైన యేసు క్రీస్తు సిలువపై చేసిన కార్యాన్ని స్వీకరించి, పూర్ణహృదయంతో ఆయనయందు విశ్వాసముంచడం.

**"ఆయన యందు విశ్వాసముంచు వాడెవడో వాడు ఆయన నామము మూలముగా పాపక్షమాపణ పొందును" (అపొ.కా. 10:43).**

**"యేసు ప్రభువని నీ నోటితో ఒప్పుకొని, దేవుడు మృతులలో నుండి ఆయనను లేపెనని నీ హృదయమందు విశ్వసించిన యెడల, నీవు రక్షింపబడుదువు" (రోమా 10:9).**

నీవు కూడా ప్రభువైన యేసు క్రీస్తునందు విశ్వాసముంచితే, నీ పాపములకు క్షమాపణ, శుద్ధి పొందవచ్చు.

ప్రభువైన యేసు క్రీస్తులో, ఆయన నీ కోసం సిలువపై చేసిన కార్యంలో విశ్వాసముంచడానికి నిర్ణయం తీసుకోవడానికి సహాయపడే చిన్న ప్రార్థన కింద ఉంది. యేసు నీ కోసం చేసినదాన్ని నీవు స్వీకరించినట్లు ఒప్పుకోవడానికి, నీ పాపక్షమాపణ, పాపశుద్ధి పొందడానికి ఈ ప్రార్థన సహాయ పడుతుంది. ఈ ప్రార్థన కేవలం సూచనాత్మకం మాత్రమే. నీ సొంత మాటలలో కూడా నీవు ప్రార్థించవచ్చు.

*ప్రియమైన యేసు ప్రభువా, నీవు సిలువపై నాకోసం చేసిన కార్యాన్ని ఈ రోజు నేను అర్థం చేసుకున్నాను. నీవు నాకోసం మరణించావు, నీ ప్రశస్తమైన రక్తాన్ని నాకోసం చిందించి, నేను క్షమాపణ పొందేలా నా పాపాలకు పరిహారం చెల్లించావు. నీలో విశ్వాసముంచేవారు వారి పాపాలకు క్షమాపణ పొందుతారని బైబిల్ చెబుతుంది.*

*నేడు నీలో విశ్వాసముంచడానికి, నీవు సిలువపై నా పాపాల కోసం మరణించి, తిరిగి లేచావని నమ్మి నిన్ను స్వీకరించడానికి నేను నిర్ణయించుకుంటున్నాను. నా సత్క్రియల వల్ల నన్ను నేను రక్షించు కోలేను, మరొక మానవుడెవడూ నన్ను రక్షించలేడని నేనెరుగుదును. నా పాపాలకు క్షమాపణ నాకై నేను సంపాదించుకోలేను.*

*ఈ రోజు నీవు నా కోసం మరణించావనీ, నా పాపాలకు పరిహారం చెల్లించావనీ, మరణం గెలిచి తిరిగి లేచావనీ, నా హృదయంలో నమ్మి, నానోటితో ఒప్పుకుంటున్నాను, నీపై విశ్వాసంతో నా పాపాలకు క్షమాపణను, పాపశుద్ధిని స్వీకరిస్తున్నాను.*

*యేసూ, నీకు స్తోత్రాలు ! నిన్ను ప్రేమించడానికి, నిన్ను మరింతగా ఎరగడానికి, నీకు నమ్మకస్తునిగా జీవించడానికి నాకు సహాయం చేయి, ఆమేన్.*

## DOWNLOAD THE FREE APP!

*Search for*

"All Peoples Church Bangalore"
in the App or Google play stores.

Available on the App Store

ANDROID APP ON Google play




*A daily 5-minute video devotional.*
*A daily Bible reading and prayer guide.*
*5-minute Sermon summary.*
*Toolkit with Scriptures on various topics to build faith and information to share the Gospel.*
*Resources with sermons, sermon notes, TV programs, books, music and more.*

*IF YOU LOVE IT, TELL OTHERS ABOUT IT!*

# ఆల్ పీపుల్స్ చర్చ్

# బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్

బైబిల్ కాలేజీ & మినిస్ట్రీ ట్రెయినింగ్ సెంటర్ (ఎపిసిబిసి), బెంగళూరు, ఇండియా ఆత్మనింపుదల, ఆత్మాభిషేకంతో కూడిన ఆచరణాత్మక శిక్షణను అందిస్తూ, విద్యార్థులను పరిశుద్ధాత్మ యొక్క అసామాన్యమైన శక్తితో, స్వచ్ఛమైన సిద్ధాంత ప్రాతిపదికతో, మేధోపరంగా ఉత్తేజితమైన దేవుని వాక్య పఠనంలో శిక్షణ నిస్తుంది. దైవ స్వభావనిర్మాణం, లోతైన దేవుని వాక్య బోధన, శక్తివంతమైన సూచనలు, ఆశ్చర్య కార్యాలు, సూచకక్రియలు - ఇవన్నీ ప్రభువుతో మనం కలిగి ఉండే సన్నిహిత సంబంధంలో నుండి ప్రవహిస్తాయని మేము నమ్ముతాము.

ఎపిసి బైబిల్ కాలేజీలో స్వచ్ఛమైన బోధన మాత్రమే కాక ఆచరణాత్మకమైన దేవుని ప్రేమను, పరిశుద్ధాత్మ అభిషేకం, ఆయన సన్నిధిని, దేవుని సహజాతీత కార్యాలను గురించి నొక్కి చెప్పబడతాయి. అనేకమంది యువతీ యువకులు ఇక్కడ శిక్షణ పొంది, తమ జీవితాలలో దేవుని పిలుపును సంపూర్తి చేయడానికి బయటికి పంపబడ్డారు.

## మేము అందించే కోర్సులు

**సర్టిఫికెట్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (సి.టిహెచ్.) లో ఒక సంవత్సరం కోర్సు**
**డిప్లొమా ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (డి.టిహెచ్) లో రెండు సంవత్సరాల కోర్సు**
**బేచిలర్ ఇన్ థియాలజీ & క్రిస్టియన్ మినిస్ట్రీ (బి.టిహెచ్) లో మూడు సంవత్సరాల కోర్సు**

వారం అంతా సోమవారం నుండి శుక్రవారం వరకు ఉ. 9.00 నుండి మ. 1.00 వరకు క్లాసులు జరుగుతాయి. స్థానికంగా ఉండేవారు, వివిధ వృత్తుల్లో పనిచేస్తున్నవారు, గృహిణులు ఈ క్లాసులకు హాజరై ఆ తరవాత మ. 1.00 నుండి తమ పనులకు వెళ్లవచ్చు. ఇక్కడే నివాసం ఉండాలని కోరే యువతీ యువకులకు ప్రత్యేకమైన హాస్టల్ వసతి సౌకర్యం ఉంది. వారం దినాల్లో మధ్యాహ్నం 2 గం. నుండి 5 గం. వరకు విద్యార్థులు ఫీల్డ్ వర్క్‌లో, ప్రత్యేకమైన సెమినార్లు, ప్రార్థన, ఆరాధన సమయాల్లో పాల్గొనేలా కార్యక్రమం ఉంటుంది. బయటి నుండి వచ్చే విద్యార్థులకు మధ్యాహ్నం క్లాసులు ఐచ్ఛికం. వారాంతంలో ప్రతి విద్యార్థి ఆయా స్థానిక సంఘాల్లో పరిచర్య చేయడానికి ప్రోత్సాహం అందిస్తాం.

ఆన్‌లైన్‌లో దరఖాస్తు చేయడానికీ, కాలేజీ, కార్యక్రమాలు, ప్రవేశం విధి విధానాలు, బోధనా రుసుము మొదలైన వాటిని తెలుసుకోడానికీ, దరఖాస్తు ఫారం డౌన్‌లోడ్ చేసుకోడానికి మా వెబ్‌సైట్ **apcbiblecollege.org**

ఎపిసి-బిసి నేషన్స్ అసోసియేషన్ ఫర్
థియలాజికల్ ఎక్రిడిటేషన్ (నాటా)
ద్వారా గుర్తింపు పొందినది

దేవుని గురించిన మనం మన మనసులో కలిగి ఉన్న చిత్రం అనేకమైన మూలాల ద్వారా ''వృద్ధి'' చెందింది. అవి - దేవుని గురించి ఇతరులు ఏం చెప్పారు, మన అనుభవాల ఫలితంగా మనలో ఏర్పడిన అభిప్రాయాలు, మన పరిశీలనలు, మనం చదివిన విషయాలు, సమీక్షలు మొదలైనవి. ఇయితే ఇవేవీ సరైనవి కాకపోవచ్చు. మన గత అనుభవాలపై ఆధారపడి మనలో ఏర్పడిన అనేక అనుమానాలను మనలోనే ఇముడ్చుకొని దేవుడు ఎవరు, ఆయన ఏం చేస్తాడు, ఎలా పనిచేస్తాడు అనే విషయంలో కొన్ని తప్పు అభిప్రాయాలు కలిగి ఉంటాము. కొన్నిసార్లు మనం మత సంబంధమైన స్థలాల్లో విన్నవీ, ఆధ్యాత్మిక గ్రంథాల్లో చదివినవీ మనలో దేవుని గురించి కొన్ని తప్పు అభిప్రాయాలను చొప్పించడం ద్వారా మనలో దేవుని గురించి ఒక సరికాని, మసకబారిన చిత్రం ఏర్పడింది. తరచుగా మనం దేవుడు చెడ్డవాడు, క్రూరమైనవాడు అని కూడా ఆలోచిస్తుంటాము.

ఈ పుస్తకం బైబిల్లోనుండి దేవుణ్ణి ఒక మంచి దేవుడుగా ఒక తాజా చిత్రాన్ని ఆవిష్కరిస్తుంది.

ఆశిష్ రాయిచూర్

**All Peoples Church & World Outreach**
# 319, 2nd Floor, 7th Main, HRBR Layout,
2nd Block, Kalyan Nagar, Bangalore 560 043
Karnataka, INDIA

Phone: +91-80-25452617
Email: contact@apcwo.org
Website: apcwo.org